మన
# క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 103 | మంగళవారం 31 మార్చి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## నేటి మాట

ఈ ప్రపంచం ఒక గొప్ప వ్యాయామశాల. ఇక్కడికి మనం రావడం మనల్ని మనం బలవంతులుగా చేసుకోవడానికే



-స్వామి వివేకానంద

## కూతురిని అలా చూడలేక కుటుంబం ఆత్మహత్యాయత్నం

పల్నాడులో విషాద ఘటన

తల్లీకూతురు మృతి

భర్త కూడా కన్నుమూత

ప్రేమ వివాహం చేసుకున్న జంట

చిన్నారి ఆరోగ్య సమస్యలే కారణం

రెండు కుటుంబాల్లో దుఃఖం



2 లో

## గ్యాస్, పెట్రోల్‌పై ఆగని వదంతులు..
## కేంద్రం కీలక నిర్ణయం

21 రాష్ట్రాల్లో కిరోసిన్ పునరాగమనం

పీడీఎస్ ద్వారా పంపిణీ

పెట్రోల్ బంకుల్లో విక్రయానికి అనుమతి

గ్యాస్ కొరతకు ప్రత్యామ్నాయం

భద్రతా నిబంధనలకు ప్రాధాన్యం



2 లో

## హార్ముజ్ జలసంధిలో భారత్ "ఆపరేషన్ ఊర్జా సురక్ష"

ఇంధన నౌకలకు రక్షణ కవచం

నౌకాదళం అప్రమత్తం

యుద్ధనౌకల మోహరింపు

20 నౌకల భద్రత బాధ్యత

సరఫరా భద్రతే లక్ష్యం



2 లో

## ఉపాధ్యాయుడి కీచక బుద్ధి
## విద్యార్థిని శీలానికి రూ. 20 లక్షలు వెలకట్టిన సర్పంచ్ భర్త!

విద్యార్థినిపై లైంగిక దాడి ఆరోపణ

సర్పంచ్ భర్త పాత్రపై వివాదం

వీడియో లీక్‌తో బహిర్గతం

పోక్సో కేసులు నమోదు

ఏడుగురి అరెస్ట్



2 లో

# ఏప్రిల్ నుంచి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం
## అమల్లోకి వచ్చే మార్పులు ఇవే!



2 లో

**న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్):** దేశ ఆర్థిక వ్యవస్థలో మరో చారిత్రక మార్పునకు సమయం ఆసన్నమైంది. 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు సామాన్యుల నుంచి కార్పొరేట్ ఉద్యోగుల వరకు అందరిపై ప్రభావం చూపనున్నాయి. ఆరు దశాబ్దాల కాలం నాటి పాత పన్ను చట్టం స్థానంలో నూతన చట్టం రాబోతుండటంతో పాటు, కార్మిక చట్టాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. దాదాపు 65 ఏళ్లుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను చట్టం-2025ను తీసుకువచ్చింది. పన్ను చెల్లింపు ప్రక్రియను సరళతరం చేయడం, అనవసరమైన క్లిష్టతలను తొలగించడం. ఇప్పటి వరకు ఉన్న 'ఫైనాన్షియల్ ఇయర్' (ఎఫ్వై), 'అసెస్మెంట్ ఇయర్' (ఏవై) అనే గందరగోళ పదాలకు బదులుగా, ఇకపై కేవలం 'ట్యాక్స్ ఇయర్' అనే పదాన్నే వాడనున్నారు.

ఉపశమనం: ఇప్పటి వరకు కేవలం నాలుగు మెట్రో నగరాలకే (ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై) పరిమితమైన 50% పన్ను మినహాయింపు పరిధిని ఇప్పుడు మరిన్ని నగరాలకు విస్తరించారు. హైదరాబాద్, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్ నగరాలను కూడా 50% హెచ్ఆర్ఏ మినహాయింపు జాబితాలో చేర్చారు. దీనివల్ల ఈ నగరాల్లో పనిచేసే లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ మరియు ఇతర ఉద్యోగులకు భారీగా పన్ను ఆదా కానుంది.

# గాజువాక వివాహిత హత్యకేసులో ట్విస్ట్



2 లో

**న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్):** ఓ ట్విస్ట్ తెరపైకి వచ్చింది. భార్య డెలివరీ కోసం పుట్టింటికి వెళ్లడంతో.. గతరాత్రి ప్రియురాలు మౌనిక (29)ను ఇంటికి పిలిచిన రవీంద్ర (35) ఆమెను దారుణంగా నరికి చంపిన ఘటన రాష్ట్రంలో పెను సంచలనానికి దారితీసింది. ఈ హత్య కేసులో నిందితుడైన రవీంద్రను పోలీసులు విచారించగా షాకింగ్ విషయాలు చెప్పినట్లు సమాచారం.

# తెలంగాణ అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు

బిల్లును సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేస్తూ తీర్మానం



2 లో

# మేము లొంగిపోతాం.. 3 రోజులు టైమ్ ఇవ్వండి
## మావోయిస్టు కుంజం ఇడ్మల్ ఫోన్

**న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్):** ఆపరేషన్ కగార్ పేరుతో ప్రస్తుతానికి మావోయిస్టు పార్టీ లేకుండా ప్రభుత్వం చేసినా పీడిత ప్రజల కోసం భవిష్యత్?లో మళ్లీ మావోయిస్టు పార్టీ పుట్టుకు వస్తుందని అజ్ఞాతంలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తడపలకు చెందిన మావోయిస్టు కుంజం ఇడ్మల్ అలియాస్ మహేందర్ అన్నారు. సరెండర్ల విషయంలో పార్టీలో సమిష్టి నిర్ణయం జరగలేదని అందరం కలిసి చర్చించుకుని నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం తమకు అవకాశం ఇవ్వాలని కోరినా ఇవ్వడం లేదన్నారు. ఈ దేశంలోని పీడిత ప్రజల కోసం పని చేసిన మావోయిస్టు పార్టీ ఎప్పటికీ వారి పక్షానే ఉంటుందన్నారు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్ ప్రతినిధితో అజ్ఞాతంలో నుండే ఫోన్ ద్వారా మాట్లాడిన ఇడ్మల్.. పార్టీకి సంబంధించిన పలు కీలక విషయాలు వెల్లడించారు.

సమయం ఇస్తే లొంగిపోతాం:

ఆపరేషన్ కగార్ నేపథ్యంలో అజ్ఞాతం వీడి బహిరంగ జీవితంలోకి వచ్చి పార్టీని కొనసాగించాలనే ఉద్దేశంతోనే సరెండర్లు జరుగుతున్నాయని ఇడ్మల్ చెప్పారు. సరెండర్ల విషయంలో ఇప్పటికే లొంగిపోయిన వారితో మాకు మధ్య అభిప్రాయ విభేదాలు



2 లో

ఉన్నాయి. ఉత్తరాల ద్వారా వచ్చిన సందేశాలతో లొంగిపోయేందుకు కొందరు అంగీకరిస్తే మరికొందరు అంగీకరించలేదన్నారు. పార్టీలో సమిష్టి నిర్ణయానికి అవకాశం లేకపోవడంతో వ్యక్తిగతంగా ఒక్కొక్కరుగా లొంగిపోతున్నారని చెప్పారు. ప్రస్తుతం తనతో పాటు మరో 50 మంది వరకు ఉన్నారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో పార్టీ ఉంది. మేమంతా కలిసి నిర్ణయించుకనేలా ప్రభుత్వం మాకు 3 రోజుల అవకాశం కల్పిస్తే మేమంతా చర్చించుకుని మార్చి 31 లోపు లొంగిపోతామన్నారు. లేదా డెడ్ లైన్ ముగిశాక నిర్ణయించుకుంటామన్నారు.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్
## ఆధార్ కార్డు లేకున్నా బస్సుల్లో ప్రయాణం!

- మహాలక్ష్మి పథకం ప్రభావం
- 10 వేల కోట్ల ఆదా
- 290 కోట్ల ఉచిత ప్రయాణాలు
- రోజుకు 35 లక్షల మహిళలు ప్రయాణం
- మహిళా సాధికారతకు బలం
- ఆర్టీసీకి ప్రభుత్వ రీయింబర్స్‌మెంట్
- స్మార్ట్ కార్డుల ప్రవేశం త్వరలో
- రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు




**న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభమైన ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళల రవాణా ఛార్జీల మొత్తం నేటితో రూ.10,000 కోట్ల మార్కును చేరుకుందని టీజీఎస్ఆర్టీసీ అధికారికంగా ప్రకటించింది. 2023 డిసెంబర్ 9న పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్లకు పైగా జీరో (ఉచిత ప్రయాణం) టికెట్లను మహిళా ప్రయాణికులు వినియోగించుకున్నట్లు రవాణా శాఖ ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు. గతంలో రవాణా ఛార్జీల కోసం నెలకు సగటున రూ. 1,500 నుండి రూ. 2,500 వరకు వెచ్చించే సామాన్య, మధ్యతరగతి మహిళలు, విద్యార్థినులు, కూలీలు ఇప్పుడు ఆ మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారని, ఈ పొదుపు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రూ. 10,000 కోట్లకు చేరడం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

10 వేల కోట్లు ఆదా..

మహాలక్ష్మి అమలు తరువాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, పథకం రాకముందు 40 శాతంగా ఉన్న మహిళల వాటా, ప్రస్తుతం 67 శాతానికి పైగా నమోదవుతోందని, ప్రతిరోజూ సగటున 35 లక్షల మందికి పైగా మహిళలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నట్లు ఎండీ వెల్లడించారు. మహిళలు ఉచితంగా ప్రయాణించిన టిక్కెట్ల విలువను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ రూపంలో ఆర్టీసీకి చెల్లిస్తోంది. తద్వారా ఆర్టీసీ ఆర్థిక బలోపేతం, సిబ్బంది జీతభత్యాలు, ఇతర నిర్వహణ ఖర్చులకు ఈ నిధులు కొంత వెసులుబాటును కల్గిస్తున్నాయని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ప్రారంభమైందని, ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి ద్వారా ఇప్పటి వరకు దాదాపు 290 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకొని మహిళలు 10వేల కోట్లు ఆదా చేసుకున్న సందర్భంగా మహిళలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

290 కోట్ల ఉచిత ప్రయాణాలు..

అనతి కాలంలోనే 290 కోట్ల ఉచిత ప్రయాణాలతో 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న మహిళా ప్రయాణికుల కోసం నిరంతరం కృషి చేస్తున్న టీజీఎస్ ఆర్టీసీ సిబ్బందికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు. మహాలక్ష్మి ద్వారా మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఉచితంగా ప్రయాణం చేస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారన్నారు.

మిగతాది 2 లో

## ఢిల్లీలో లష్కర్ తోయిబా ఉగ్రవాది అరెస్ట్..
### భారీ ఉగ్ర కుట్ర భగ్నం



2 లో

**న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్):** దేశంలో మరో భారీ ఉగ్ర కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశారు. గతేడాది దేశ రాజధాని ఢిల్లీలో జరిగినట్లుగా మరో భారీ కుట్రకు పాల్పడుతున్న ఉగ్రవాదుల పన్నాగాన్ని ఛేదించారు. ఢిల్లీ సరిహద్దులో లష్కర్ తోయిబా ఉగ్రవాది షబ్బీర్ అహ్మద్ లోన్‌ను భద్రతా దళాలు అరెస్ట్ చేసి అతి పెద్ద విజయాన్ని సాధించారు. లేదంటే మరోసారి భారతదేశంలో భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చేది.

## ఎమ్మెల్సీకి నితీష్ కుమార్, ఎమ్మెల్యే పదవికి నితిన్ నవీన్ రాజీనామా



2 లో

**న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్):** బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ పదవికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. అలాగే ఎమ్మెల్యే పదవికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ కూడా రాజీనామా చేశారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# గాజువాక వివాహిత హత్యకేసులో ట్విస్ట్

మొదటి పేజీ తరువాయి



మౌనిక తలతో పాటు మరిన్ని శరీర భాగాలు కనిపించకపోవడంతో షాకయ్యారు. బాధితురాలి తల, మిస్సైన ఇతర శరీర భాగాలు ఎక్కడ ఉన్నాయని రవీంద్రను ప్రశ్నించగా.. హత్య చేసిన అనంతరం తలను నరికి కాల్చివేసినట్లుగా చెప్పినట్లు సమాచారం. ఆ తల, మిస్సైన పార్ట్స్ ను నిజంగానే కాల్చేసి ఉంటే.. ఆ పని ఎక్కడ చేశాడు? అనే ఆనవాళ్లను కనుగొనే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మౌనిక ఫోన్ ను కూడా కాల్చివేసినట్లు పోలీసులతో చెప్పినట్లు సమాచారం.

ఇండియన్ నేవీలో ఎయిర్ క్రాఫ్ట్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న రవీంద్రకు, కైలాసపురానికి చెందిన వివాహితురాలు మౌనికకు మధ్య వివాహేతర సంబంధం ఉంది. భార్య పుట్టింటికి వెళ్లగా ఆదివారం రవీంద్ర ఇంటికి వచ్చిన మౌనిక.. మధ్యాహ్నం వరకూ సఖ్యతగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య డబ్బు విషయంలో గొడవ జరగ్గా.. అది చిలికి చిలికి పెద్దది కావడంతో రవీంద్ర కోపంతో ఇంటిలో ఉన్న కత్తితో మౌనికను పొడిచి చంపినట్లు తన స్నేహితుడికి తెలిపాడు. ఆపై ఆమె శరీరాన్ని రెండు ముక్కలుగా నరికి సగభాగాన్ని ఫ్రిడ్జ్ లో, మరో భాగాన్ని మూటకట్టి ఇంట్లోనే ఒక బాక్సులో పెట్టి ఉంచినట్లు వివరించాడు. రవీంద్ర చేసిన దారుణాన్ని అతని స్నేహితుడు పోలీసులకు తెలుపడంతో విషయం బయటికొచ్చింది. వెంటనే రవీంద్ర ఉన్న అపార్టుమెంటుకు వెళ్లి చూడగా బయట లాక్ చేసి ఉంది. దీంతో రవీంద్ర ఫోన్ ను ట్రాప్ చేసి, అతను ఉన్న లొకేషన్ ను కనుగొని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కూడా ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించినట్లుగా సమాచారం. డబ్బు కోసం తీవ్రంగా వేధించడం వల్లే హతమార్చినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. కాగా.. మౌనిక భర్త, ఆమె బంధువులు ఈ హత్యపై ఇంతవరకూ స్పందించలేదని తెలుస్తోంది.

# కూతురిని అలా చూడలేక కుటుంబం ఆత్మహత్యాయత్నం

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): పల్నాడు జిల్లాలో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా.. భార్య, కూతురు మృతిచెందారు. వారితోపాటే ఆత్మహత్యాయత్నం చేసిన భర్త కొనఊపిరితో ఉండగా.. బంధువులు ఆస్పత్రికి తరలించారు. సోమవారం ఉదయం అతను కూడా చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో రెండు కుటుంబాల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన కుంభా గోపి, శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన శంకరకుమారిలది పెద్దల సమక్షంలో జరిగిన ప్రేమ వివాహం. వీరి ప్రేమ, దాంపత్యానికి గుర్తుగా ఒక పాప పుట్టింది. గోపి భోపాల్ ఎయిమ్స్ లో మత్తు డాక్టర్ గా, అదే ఆస్పత్రిలో శంకరకుమారి (30) నర్సుగా పనిచేస్తున్నారు. అయితే కుమార్తె మౌనిహ (3) మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లేకుండా ఉండటంతో.. ఆ చిన్నారి చూసి కన్నీరుమున్నీరయ్యేవారు.

శంకరకుమారి 20 రోజుల క్రితం తన బిడ్డతో కలిసి పుట్టింటికి వెళ్లింది. కూతురిని అలా చూడలేక ఇద్దరం చనిపోతామని గోపి ఆమెకు వాట్సప్ మెసేజ్ పెట్టగా.. ఏదైనా మీతో పాటే నేను కూడా అని కుమారి బదులిచ్చింది. దీంతో గోపి కూడా రెండ్రోజుల క్రితం భోపాల్ నుంచి ఇంటికి వచ్చాడు. శనివారం (మార్చి 28) రాత్రి తన భార్య, బిడ్డతో కలిసి నరసరావుపేటకు వెళ్లి ఓ లాడ్జిలో దిగారు. ఆపై మత్తు ఇంజెక్షన్ చేసుకుని చనిపోతున్నామని తన సోదరికి గోపి ఆదివారం కొన్ని ఫొటోలను వాట్సప్ లో పంపించాడు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వారి లొకేషన్ తెలుసుకుని అక్కడికి వెళ్లేలోగానే జరగకూడని ఘోరం జరిగిపోయింది. ముగ్గురూ అపస్మారక స్థితిలో కనిపించారు. ఆస్పత్రికి తీసుకెళ్లగా.. శంకరకుమారి, మౌనిహ మరణించినట్లు వైద్యులు తెలిపారు. గోపి పరిస్థితి విషమంగా ఉండగా.. చికిత్స పొందుతూ అతను కూడా మరణించాడు. ముగ్గురి మృతితో ఇటు పుట్టింట్లో, అటు అత్తింటిలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# హార్ముజ్ జలసంధిలో భారత్"ఆపరేషన్ ఊర్జా సురక్ష"

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): మిడిల్ ఈస్ట్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్ తన ఇంధన భద్రత కోసం హార్ముజ్ జలసంధి వద్ద అత్యంత కీలకమైన "ఆపరేషన్ ఊర్జా సురక్ష" ను ప్రారంభించింది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20 శాతం వాటా కలిగిన హార్ముజ్ జలసంధి గుండా భారత్‌కు వచ్చే క్రూడ్ ఆయిల్, ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ నౌకలకు రక్షణ కల్పించడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం.

ఈ ఆపరేషన్ లో భాగంగా భారత నౌకాదళం తన అత్యున్నత స్థాయి యుద్ధనౌకలను హార్ముజ్ జలసంధి సమీపంలో మోహరించింది. సుమారు ఐదుకు పైగా ఫ్రంట్‌లైన్ యుద్ధనౌకలు నిరంతరం పహారా కాస్తూ, భారత జెండా కలిగిన ఇంధన నౌకలకు 'రక్షణ కవచం' గా నిలుస్తున్నాయి. కేవలం భౌతిక రక్షణే కాకుండా, యుద్ధం కారణంగా తలెత్తే జిపిఏస్ జామింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి రియల్-టైమ్ నావిగేషన్ సపోర్ట్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ రక్షణను కూడా అందిస్తున్నారు. ప్రస్తుతం సుమారు 20 ఇంధన నౌకలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యతను భారత నౌకాదళం తీసుకుంది. ఇప్పటికే 'పైన్ గ్యాస్' మరియు 'జగ్ వసంత్' వంటి భారీ ఎల్‌పీజీ నౌకలు సుమారు 92,000 టన్నుల గ్యాస్‌తో హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటడం ఈ ఆపరేషన్ యొక్క తొలి విజయంగా చెప్పవచ్చు.

హార్ముజ్ జలసంధిలో ఇరాన్ విధిస్తున్న ఆంక్షలు, సముద్రంలో మైన్ల హెచ్చరికలు, షిప్పింగ్ ట్రాఫిక్ తగ్గిపోవడం వంటి సవాళ్లను అధిగమించడానికి భారత్ ఈ ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. భారత్ తన దౌత్యపరమైన ప్రయత్నాలను కొనసాగిస్తూనే, క్షేత్రస్థాయిలో ఇంధన సరఫరాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఈ 'ఆపరేషనల్' రక్షణను కల్పిస్తోంది. అయితే, ఇది ఇతర దేశాలపై దాడి చేయడానికి ఉద్దేశించిన యుద్ధ ఆపరేషన్ కాదని, కేవలం మన దేశానికి వచ్చే అత్యవసర ఇంధన వనరుల రక్షణ కోసమేనని రక్షణ శాఖ స్పష్టం చేసింది.

# మీరు పదే పదే నొక్కి చెప్పారు.. గుర్తుందనే అనుకుంటున్నా: సీఎం రేవంత్‌కు కవిత లేఖ



న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఈ హామీని నొక్కి చెప్పారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు.

వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని లేఖలో కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుడి కీచక బుద్ధి విద్యార్థిని శీలానికి రూ. 20 లక్షలు వెలకట్టిన సర్పంచ్ భర్త!

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఎంపీహెచ్ఎస్ మోమినాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినితో ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ అంశంపై తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక సర్పంచ్ భర్త విద్యార్థిని శీలానికి రూ. 20 లక్షలు వెలకట్టారట. అసలు ఏం జరిగిందంటే.. మోమినపూర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్వామి అనే ఉపాధ్యాయుడు ఓ మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ విషయం బయటకు రాకుండా సర్పంచ్ భర్త గొల్ల రవి కుమార్ రూ. 20 లక్షలకు సెటిల్‌మెంట్ చేశాడు. ఈ వ్యవహారం తెలిసినప్పటి నుంచి బయట వ్యక్తులకు తెలియకుండా ఉండేందుకు సహచర ఉపాధ్యాయులు గురునాథ్ రెడ్డి, కర్ని చెన్న కేశవులు ప్రయత్నించారు. కానీ.. ఒప్పందం ప్రకారం ఉపాధ్యాయుడు డబ్బులు ఇవ్వకపోవడంతో వీడియో బయటకు లీక్ చేశారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీంతో పోలీసుల పోక్సో, ఐటీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి మొత్తం ఏడుగురిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల విచారణలో ఈ సంచలన విషయాలు బయటకు వచ్చాయి.

# ఢిల్లీలో లష్కర్ తోయిబా ఉగ్రవాది అరెస్ట్.. భారీ ఉగ్ర కుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి

పాకిస్థానీ గూఢచార సంస్థ ఐఎస్ఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్‌లో కొత్త లష్కర్ మాడ్యూల్‌ను ఏర్పాటు చేసేందుకు పనిచేస్తున్న షబ్బీర్ అహ్మద్ లోన్‌ను ఢిల్లీ సరిహద్దులో భద్రతా సంస్థలు విజయవంతంగా అరెస్టు చేశాయి. ఒక సమాచారం ఆధారంగా.. ఢిల్లీ పోలీసులు, భద్రతా దళాలు రాజధాని సరిహద్దులో పక్కా ప్రణాళికతో ఉచ్చు పన్ని పట్టుకున్నారు. సరిహద్దు అవతల నుంచి అందిన ఆదేశాల మేరకు భారత్ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టే లక్ష్యంతో ఉగ్రవాది ఉన్నట్లుగా విచారణలో వెల్లడైంది.

షబ్బీర్ అహ్మద్ లోన్ అరెస్ట్ తర్వాత విచారణ అధికారులు మరింత సమాచారాన్ని రాబడుతున్నారు. ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ఇంకెంత మంది సహచరులు దాగి ఉన్నారో తెలుసుకోవడానికి దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ తరహాలోనే మరో కుట్రకు తెరలేపినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.

భారత్ వ్యతిరేక పోస్టర్లు: ఇటీవల ఢిల్లీ, దక్షిణ భారతదేశంలో లష్కర్ తోయిబా ముఠాను ఛేదించారు. ఈ ముఠా ఢిల్లీ, కోల్‌కతాలోని వివిధ ప్రదేశాల్లో భారతదేశ వ్యతిరేక పోస్టర్లను అంటించింది. తాజాగా ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, కేంద్ర ఏజెన్సీలు ఒక పెద్ద విజయాన్ని సాధించాయి.

# ఎమ్మెల్సీకి నితీష్ కుమార్, ఎమ్మెల్యే పదవికి నితిన్ నవీన్ రాజీనామా

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ పదవికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. అలాగే ఎమ్మెల్యే పదవికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ కూడా రాజీనామా చేశారు. ఇటీవలే ఇద్దరూ రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో ఇరువురు పదవులకు రాజీనామా చేశారు. నితిన్ నవీన్ రాజీనామాను బీహార్ అసెంబ్లీ స్పీకర్ ప్రేమ్ కుమార్ ఆమోదించారు.

స్పీకర్‌కు నితీష్ కుమార్ తన రాజీనామాను సమర్పించారని జేడీయూ సీనియర్ నాయకుడు, మంత్రి విజయ్ చౌదరి ధృవీకరించారు. ఇక స్పీకర్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. మార్చి 16 నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి 14 రోజుల గడువు ఉండడంతో రాజీనామా చేశారు. ఇక రాజ్యసభలో ఏప్రిల్ 10న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఇదిలా ఉంటే నితీష్ కుమార్ రాజీనామాతో బీహార్ రాజకీయాలు మరింత అస్థిరంగా మారాయి. ఇప్పుడు రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అవుతారన్నదే అతిపెద్ద ప్రశ్నగా మారింది. అధికార కూటమిలో నాయకత్వ మార్పుపై చర్చలు ప్రారంభం కాగా.. రాజకీయ వర్గాల్లో పలు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి జేడీయూ స్థానంలో బీజేపీ రాబోతోంది. బీజేపీ వ్యక్తి ముఖ్యమంత్రి కాబోతున్నారు. అది ఎవరన్నది సస్పెన్స్‌గా ఉంది.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్ ఆధార్ కార్డు లేకున్నా బస్సుల్లో ప్రయాణం!


మొదటి పేజీ తరువాయి

మహిళలు చిన్న చిన్న గ్రామాల నుండి పట్టణాలకు వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారని, గ్రామాల నుండి నాణ్యమైన వైద్యం కోసం హైదరాబాదులో చికిత్స చేసుకుంటున్నారని, కుటుంబంతో కలిసి దేవాలయాలకు వెళ్తున్నారని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

"స్మార్ట్ కార్డుల" జారీ..

మహాలక్ష్మి పథకాన్ని మరింత సరళతరం చేసేందుకు, కచ్చితమైన గణాంకాల కోసం త్వరలో చిప్ ఆధారిత స్మార్ట్ కార్డుల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎండీ నాగిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం లేకుండానే స్మార్ట్ కార్డులు ద్వారా మహిళల ఉచిత ప్రయాణం చేసేందుకు ఈ విధానం ఎంతగానో దోహదపడనుందని, పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతోందని ఎండీ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళలకు గౌరవప్రదమైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో భాగస్వాములైనందుకు టీజీఎస్ఆర్టీసీ గర్విస్తోందని సంస్థ వీసీ అండ్ ఎండీ వై.నాగిరెడ్డి అన్నారు. ఈ పథకం విజయవంతానికి సహకరిస్తున్న ప్రయాణికులకు, నిధులు విడుదల చేస్తున్న ప్రభుత్వానికి సంస్థ తరఫున కృతజ్ఞతలు చెప్పారు. ఈ పథకం పల్లెవెలుగు (3278), డిస్ట్రిక్ట్ ఎక్స్‌ప్రెస్ (2039), సిటీ ఆర్డినరీ (1829) మరియు సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ (1044) బస్సులలోని మొత్తం బస్సులలో 81% వర్తిస్తుందని వివరించారు. బాలికలు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉత్తమ, ఉన్నత విద్యను అభ్యసించేందుకు బాలికలకు ఈ ఉచిత ప్రయాణం ఎంతో దోహదపడుతుందని, తెలంగాణలోని ప్రతి మహిళలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా పది వేల కోట్ల రూపాయల రవాణా ఛార్జీలను ఆదా చేసుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తోందని అభివర్ణించారు. ఇది కేవలం ఉచిత ప్రయాణం కాదు, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే ఒక మహా యజ్ఞమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సహాయ, సహకారాలతో సంస్థ అభ్యున్నతి సాధ్యమవుతుందని, ప్రయాణికులు ప్రజా రవాణా వ్యవస్థను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

# ఇళ్ల నిర్మాణాలు, ప్రవేశాలపై కీలక ప్రకటన



న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో పేద ప్రజలకు నివాసం కల్పించాలనే లక్ష్యంగా పలు ప్రాంతాల్లో ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇళ్ల పంపిణీపై సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సూళ్లూరుపేట పుదూరులో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ జూన్ నాటికి 2 లక్షల 70 వేల ఇళ్లలో, సెప్టెంబర్ నాటికి లక్షా 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా మరో 12 లక్షల ఇళ్లు కూడా కట్టిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అలాగే ఈ ఇళ్ల అన్నింటికీ పీఎన్‌జీ కనెక్షన్ అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. నీళ్ల ట్యాప్ మాదిరిగానే పీఎన్‌జీ కనెక్షన్స్ ఇస్తామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతే మన రాజధాని అని తీర్మానం చేశామని, త్వరలోనే చట్టం తీసుకొస్తామన్నారు. చట్టం వచ్చిన తర్వాత రాజధానిని ఎవరూ కదిలించలేరని చెప్పారు. హైదరాబాద్, చెన్నై కంటే మెరుగ్గా అమరావతిని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. చేపటలను స్థానిక మత్స్యకారులే పట్టుకోలని, నష్టం కలిగిస్తే సహించమని చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# తెలంగాణ అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు బిల్లును సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేస్తూ తీర్మానం

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): : సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సాగుతున్న ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన బిల్లుపై అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. ఈ బిల్లులోని నిబంధనలు, శిక్షలు, పౌర హక్కుల అంశాలపై సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో, ప్రభుత్వం ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ కి రిఫర్ చేస్తూ తీర్మానం చేసింది. సోషల్ మీడియా, బహిరంగ సభల్లో కొందరు వ్యక్తులు మతపరమైన, కులపరమైన విద్వేషాలను రెచ్చగొడుతున్న నేపథ్యంలో, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక బిల్లును రూపొందించింది. ద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారికి భారీ జరిమానాతో పాటు, నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద జైలు శిక్ష విధించేలా ఇందులో ప్రతిపాదనలు ఉన్నాయి. అంతేకాదు.. ఇంటర్నెట్ వేదికగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని గుర్తించేందుకు పోలీసులకు ప్రత్యేక అధికారాలు కల్పించడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులతో పాటు కొందరు అధికార పార్టీ సభ్యులు కూడా కొన్ని ఆందోళనలు వ్యక్తం చేశారు. ద్వేషపూరిత ప్రసంగం అనే పదానికి స్పష్టమైన నిర్వచనం లేకపోతే, పోలీసులు దీనిని రాజకీయ కక్షసాధింపులకు వాడుకునే ప్రమాదం ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ బిల్లును హడావిడిగా ఆమోదించడం కంటే సమగ్రంగా చర్చించడం మంచిదని భావించింది. ఈ మేరకు బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపుతున్నట్లు సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. కమిటీ నివేదిక సమర్పించిన తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# మేము లొంగిపోతాం.. 3 రోజులు టైమ్ ఇవ్వండి మావోయిస్టు కుంజం ఇడ్మల్ ఫోన్

మొదటి పేజీ తరువాయి

మా వద్ద ఆయుధాలు, నిధులు ఉన్నాయి: ఎందరో రక్తం ధారపోసి సాధించుకున్న ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగిస్తూ లొంగిపోవద్దనే ఒత్తిడి ప్రజల నుంచి పార్టీపై ఉందన్నారు. మా వద్ద ఆయుధాలు, నిధులు ఇంకా ఉన్నాయని చెప్పారు. మార్చి 31 లోపు పరిస్థితి సీరియస్?గా ఉంటే అడవుల నుంచి బయటకు వస్తామని లేదా ఇక్కడే ఉంటామన్నారు. దేశ ప్రజల కోసం పని చేయాలని ఈ పార్టీలోకి వచ్చాం. మాకు బుల్లెట్లు తగిలినా పర్వాలేదని స్పష్టం చేశారు. కుటుంబాన్ని వదిలేసి వచ్చాం. ఇప్పుడు కుటుంబాలు గుర్తుకు రావడం లేదు. అనైతికంగా ఒత్తిడి చేయడం వల్లే ప్రజలు పార్టీకి దూరం అవుతున్నారు. కానీ 70 శాతం మంది ప్రజల మద్దతు మాకు ఉందన్నారు.

నాయకత్వాన్ని ఎంచుకుంటాం: సోనూ, దేవ్ జీ, రాజీరెడ్డి వంటి కీలక నేతలు సరెండర్ అయ్యాక మీరు మాత్రమే అడవుల్లో ఉండి ఏం చేస్తారని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. మిగతా అగ్రనేతలు లొంగిపోయినా మేమే కమిటీగా ఏర్పడి ఎవరు నాయకత్వం వహించాలనేది నిర్ణయించుకుని ముందుకు సాగుతామని ఇడ్మల్ తెలిపారు. అవకాశం ఉంటే మార్చి 31 లోపే కమిటీని ఎన్నుకుంటాం లేదా ఈ గడవు అయిపోయాక నిర్ణయించుకుంటామన్నారు. మేము చివరి వరకు అడవుల్లో ఉండి పోరాటం చేయాలనుకుంటున్నామన్నారు. గణపతి మాకు టచ్‌లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. దేవ్‌జీ మాతో టచ్‌లోనే ఉన్నారని మార్చి 21 వరకు ఆయన మాతో మాట్లాడారు. మనం కలిసి నిర్ణయం తీసుకుందామని చెప్పారన్నారు.

# ఏప్రిల్ నుంచి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం: అమల్లోకి వచ్చే మార్పులు ఇవే!

మొదటి పేజీ తరువాయి

కొత్త లేబర్ కోడ్: ఉద్యోగుల జీతాల విషయంలో ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకువస్తోంది. దీని ప్రకారం.. ఉద్యోగి మొత్తం జీతంలో (సీటీసీ) బేసిక్ పే కచ్చితంగా 50% లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. బేసిక్ పే పెరగడం వల్ల ఉద్యోగి పీఎఫ్ కాంట్రిబ్యూషన్, గ్రాట్యుటీ నిధులు గణనీయంగా పెరుగుతాయి. దీనివల్ల చేతికి వచ్చే జీతం స్వల్పంగా తగ్గినప్పటికీ, రిటైర్మెంట్ సమయానికి పెద్ద మొత్తంలో నిధి జమ అవుతుంది. కొత్త చట్టం ప్రకారం ఐటీ రిటర్న్స్ ఫైలింగ్ ప్రక్రియను మరింత డిజిటలైజ్ చేశారు. ఫామ్స్‌ను సరళతరం చేయడం ద్వారా ట్యాక్స్ పేయర్లు స్వయంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా రిటర్న్స్ దాఖలు చేసేలా మార్పులు చేశారు. ఈ మార్పులు దేశంలోని మధ్యతరగతి ప్రజలకు.. ముఖ్యంగా ఐటీ రంగ నిపుణులకు మిశ్రమ ఫలితాలను ఇస్తాయి. ఒకవైపు హెచ్‌ఆర్ఏ మినహాయింపులతో పన్ను భారం తగ్గనుండగా, మరోవైపు లేబర్ కోడ్ వల్ల భవిష్యత్తు కోసం పొదుపు పెరగనుంది.

# గ్యాస్, పెట్రోల్‌పై ఆగని వదంతులు.. కేంద్రం కీలక నిర్ణయం

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన సరఫరాలో తలెత్తుతున్న ఆటంకాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా 'సుపీరియర్ కిరోసిన్ ఆయిల్' (ఎస్కేఓ) పంపిణీ చేసేందుకు అనుమతినిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గతంలో కిరోసిన్ రహిత రాష్ట్రాలుగా ప్రకటించిన ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి 21 రాష్ట్రాలలో ఇప్పుడు తిరిగి కిరోసిన్ అందుబాటులోకి రానుంది. పంపిణీని వేగవంతం చేసేందుకు, కేవలం రేషన్ షాపులకే పరిమితం కాకుండా, ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన రెండు పెట్రోల్ బంకుల ద్వారా కూడా కిరోసిన్ విక్రయించేందుకు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వం గుర్తించిన ఒక్కో సర్వీస్ స్టేషన్ గరిష్టంగా 5,000 లీటర్ల కిరోసిన్‌ను నిల్వ ఉంచుకోవచ్చు.

ఎందుకు ఈ నిర్ణయం?: ప్రస్తుతం పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధ వాతావరణం కారణంగా ముడిచమురు మరియు ఎల్పీజీ సరఫరా గొలుసులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వంట గ్యాస్ కొరత ఏర్పడితే సామాన్యులకు ఇబ్బంది కలగకుండా, వంట మరియు వెలుతురు అవసరాల కోసం ప్రత్యామ్నాయంగా కిరోసిన్‌ను అందుబాటులోకి తేవాలని కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కిరోసిన్ రవాణా, నిల్వ ప్రక్రియను సులభతరం చేసేందుకు 'పెట్రోలియం రూల్స్, 2002' నుండి కొన్ని మినహాయింపులు ఇచ్చారు. తద్వారా లైసెన్సింగ్ ప్రక్రియ వేగవంతమై, సామాన్యుడికి ఇంధనం త్వరగా అందుతుంది. అయితే, భద్రతా ప్రమాణాల విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ స్పష్టం చేసింది.

# 'నాకు చదువుకోవాలని ఉంది సార్'.. ప్రజావాణిలో ఏడో తరగతి బాలిక ఆవేదన

న్యూస్ డెస్క్, 30 మార్చి (క్రాంతి న్యూస్): 'నాకు చదువుకోవాలని ఉంది సార్.. మీరే నా సమస్యను పరిష్కరించండి' అంటూ గ్రీష్మ అనే 7వ తరగతి బాలిక తన కుటుంబ పరిస్థితులను వివరించి ప్రజావాణిలో అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. అమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో, ఇంటి బాధ్యతలు తన భుజాలపై పడిపోయాయని తెలిపింది. దీంతో సరిగ్గా పాఠశాలకు హాజరు కాలేకపోయానని ఆమె వాపోయింది. ఇంతకుముందు చదివిన ప్రభుత్వ పాఠశాల నుంచి టీసీ ఆలస్యంగా రావడంతో, ఇంటి దగ్గర ఉన్న మరో ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయడానికి నిరాకరించారని చెప్పింది. ఇదిలా ఉండగా పరీక్షలు దగ్గర పడుతున్నాయని, తనకు చదువుకోవాలనే ఆసక్తి ఉందని గ్రీష్మ అభ్యర్థించింది. "ఎలాగైనా నాకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వండి సార్" అంటూ కలెక్టర్‌ను వేడుకుంది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాముతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

KR TV క్రాంతి తెలంగాణ epaper.krtvnews.com

# నవాబుపేట్ మండలంలో ఉద్రిక్తత

## - చలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ముందస్తు అరెస్టులు




నవాబుపేట్, 30 మార్చి (క్రాంతి న్యూస్): సర్పంచి లకు ఇంతకు ముందు చేసిన పనులు కు బిల్లులు మంజూరు చేయాలని చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా మాజీ సర్పంచ్ లు కృష్ణరెడ్డి,ప్రకాశం, అంజయ్య, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు జైపాల్ రెడ్డి, గణపురం శాంతి కుమార్ లను నవాబుపేట్ లో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. గత ప్రభుత్వంలో చేపట్టిన పనులకు అను బిల్లులు పెండింగ్లో పెట్టడం జరిగింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 420 పాలన నడుస్తుందని టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు రైతు బీమా రైతు భరోసా వంటి పథకాలను నిలిపివేస్తూ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు అన్ని పథకాలను వర్తింపజేస్తామని తెలియజేశారు.

# ఆస్తి రాసిస్తే.. అనాథను చేశాడు

## కన్న కొడుకుపై కలెక్టర్‌కు తల్లి ఫిర్యాదు



వికారాబాద్, 30 మార్చి (క్రాంతి న్యూస్): కన్న కొడుకే తల్లిని రోడ్డు పాలు చేశాడు. రెక్కలు ముక్కలు చేసుకుని పెంచిన కనికరం లేకుండా, ఆస్తిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆపై గంజి నీళ్లు కూడా పోయకుండా అమానుషంగా ఇంటి నుండి గెంటేసిన ఘటన వికారాబాద్ జిల్లాలో వెలుగుచూసింది ,బొంరాస్పేట్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పద్మమ్మకు ఉన్న ఒక ఎకరం భూమిని తన ఒక్కగానొక్క కొడుకు పేరిట రిజిస్ట్రేషన్ చేయించింది. అయితే ఆస్తి చేతికి రాగానే కొడుకు అసలు స్వరూపం బయటపెట్టాడు. తల్లిని కనీసం మనిషిగా కూడా చూడకుండా, తిండి పెట్టకపోగా ఇల్లు వదిలి వెళ్లాలని వేధించడం మొదలుపెట్టాడు. చివరకు ఆమెను ఇంటి నుండి బయటకు గెంటేయడంతో, దిక్కుతోచని స్థితిలో పద్మమ్మ ప్రస్తుతం తన కూతురు వద్ద ఆశ్రయం పొందుతోంది.వయసు మళ్ళిన తరుణంలో కొడుకు చేసిన అన్యాయాన్ని భరించలేక పద్మమ్మ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుంది. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకుంది. "ఆస్తి తీసుకుని నన్ను అనాథను చేశాడు, నా భూమి నాకు ఇప్పించి, కొడుకుపై చర్యలు తీసుకోవాలి" అని కన్నీటి పర్యంతమైంది.

# ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం

## సీపీఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి



జాఫర్‌గఢ్, 30 మార్చి (క్రాంతి న్యూస్): మండలంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను వెలికితీసి అర్హులైన పేదలకు పంచేందుకు సీపీఐ కట్టుబడి ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి తెలిపారు.అలియాబాద్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిపై నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశానికి పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వాల కాలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని విమర్శించారు.ఇలాంటి భూములను వెలికితీసి పేదలకు పంచిన చరిత్ర సీపీఐ కే ఉందని పేర్కొన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు.ఇల్లు లేని నిరుపేదలకు గృహ స్థలాల పట్టాలు ఇచ్చి,వారికి ఇళ్లు నిర్మించే వరకు సీపీఐ పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే "ఇంటింటికి సీపీఐ" ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న,మండల కార్యదర్శి జువారి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు,నాయకులు ఎండీ యాకూబ్ పాషా,బీకేఎంయూ జిల్లా నాయకులు గట్టుమల్లు,మహిళా సమాఖ్య నాయకురాలు మహమ్మద్ నూర్ ఉన్నిషా,వేల్పుల పెద్దరాములు,రాడపక సత్తయ్య,జాఫర్,మంద బుచ్చయ్య,వెంకన్న,కుక్కల శోభ,మహమ్మద్ అలీఫా,కలకోట కనకయ్య,మందపురి రజిత,యాదగిరి,నిర్మల,సుధాకర్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్



మహబూబాబాద్, 30 మార్చి (క్రాంతి న్యూస్): కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం కు చెందిన గుండ్ల ఉపేందర్ తాను ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూమి వేరొకరి పేరు మీద పట్టా మార్పు జరిగిందని అట్టి భూమి తిరిగి తన పేరు మేరు మీద మార్పు చేసి పట్టా పాసు పుస్తకము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్తానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టిలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. గార్ల మండలం బాలాజీ తండ కు చెందిన సరోజ తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్లు రికార్డులో చూపిస్తుందని కానీ ఇప్పటివరకు తనకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని రికార్డులను పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు. సీరోలు మండలం సీత్లా తండ గ్రామ పంచాయతీ అందనాల వీడు కు చెందిన అంగోతు లచ్చు తనకున్న 2.20 ఎకరాలకు 2024 సంవత్సరము నుండి ఇప్పటివరకు తన ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అవట్లేవని పరిశీలించి తనకు రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని కోరారు. నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డా.ఎస్పీ.శబరీష్ ఆధ్వర్యంలో సమగ్ర క్రైమ్ రివ్యూ సమావేశం




మహబూబాబాద్, 30 మార్చి (క్రాంతి న్యూస్): జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ జిల్లాలో నమోదైన వివిధ రకాల కేసులపై విస్తృతంగా సమీక్ష నిర్వహించి, పెండింగ్ కేసులు, గ్రేవ్ నేచర్ కేసులు, మహిళలు మరియు బాలలపై నేరాలకు సంబంధించిన కేసులు, ప్రాపర్టీ ఆఫెన్సులు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి కేసు ఫైల్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించి, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ విధానం, సాంకేతిక ఆధారాల వినియోగం, సాక్షుల వాంగ్మూలాల నమోదు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు చేస్తూ, ప్రతి కేసులో చట్టపరమైన విధానాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా కేసులలో చార్జ్ షీట్లను పూర్తి స్థాయిలో, లోపాలు లేకుండా, సమయపాలనతో కోర్టులో దాఖలు చేయాలని వివరంగా తెలియజేశారు. చార్జ్ షీట్ తయారీలో ప్రతి అంశం స్పష్టంగా ఉండేలా, సాక్ష్యాధారాలు బలంగా ప్రతిపాదించేలా, కోర్టులో కేసు నిలబడే విధంగా రూపొందించాలన్నారు. అదేవిధంగా, దర్యాప్తు అధికారుల బాధ్యతను గుర్తుచేస్తూ, కేసులలో నిర్లక్ష్యం లేకుండా ప్రొఫెషనల్‌గా వ్యవహరించాలని, ప్రతి దర్యాప్తు పారదర్శకంగా మరియు నిష్పాక్షికంగా జరగాలని సూచించారు. నేరస్తులు తప్పించుకోకుండా, బాధితులకు న్యాయం అందేలా దర్యాప్తు చేయడం పోలీస్ అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి హెల్మెట్ వాడకం పై అవగాహన పెంచలన్నారు. జిల్లాలో గంజాయి వినియోగం మరియు యువత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. గంజాయి తాగేవారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇలాంటి కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఇకపై నైట్ పట్రోలింగ్ ను మరింత బలోపేతం చేయాలని, ప్రతి సర్కిల్‌లో సీఐలు, ఎస్ఐలు స్వయంగా రాత్రి సమయంలో గ్రామాలను సందర్శిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. డీఎస్పీలు కూడా తరచూ రాత్రి పర్యటనలు నిర్వహించి పోలీస్ వ్యవస్థ పనితీరును సమీక్షించాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించే దిశగా పట్రోలింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. కేసుల విచారణ వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం, సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించడం ద్వారా కోర్టులో శిక్షల శాతం (కాన్విక్షన్ రేట్) పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ దర్యాప్తు నాణ్యతను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం, ఇటీవల మూడు కేసుల్లో నిందితులకు శిక్షలు విధించబడేలా కృషి చేసిన సీడీఓలు మరియు సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ డా. శబరీష్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. వారి పనితీరును ఇతర అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి

## గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన

## సైబర్ అవగాహనపై చైతన్యపరచేలా శిక్షణ



పటాన్ చెరు, 30 మార్చి (క్రాంతి న్యూస్): సైబర్ నేరాలను నివారించడానికి అవసరమైన జ్ఞానాన్ని సమకూర్చుకుని, అవగాహనతో డిజిటల్ మోసాలని అధిగమించాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైబర్ నిపుణులు సూచించారు. సైబర్ భద్రతపై మరింత అవగాహనను సమాజంలో వ్యాప్తిచేయగల బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. గీతంలోని సైబర్ స్పేసుపై అవగాహన, బాధ్యతాయుతమైన కార్యక్రమం (స్పార్క్ క్లబ్) విద్యార్థుల కోసం 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'ను సోమవారం నిర్వహించారు. దీనిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాదుకు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ స్వల్ప వ్యవధి శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి.హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్)కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది వంటి నిపుణులు పాల్గొని, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, ఆసక్తికరమైన, ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. బాధ్యతాయుతమైన ఆన్ లైన్ ప్రవర్తనను నిపుణులు ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఎలాంటి హానికరమైన లేదా అనైతిక డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగిన వెంటనే సైబర్ నేరాల జాతీయ హెల్ప్ లైన్ 1930లో కానీ, లేదా cybercrime.gov.in ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సైబర్ పరిశుభ్రతపై అవగాహన, పాస్ వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ ఉత్తమ పద్ధతులు, ఈ-మెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా ప్లాట్ ఫారాల సురక్షిత వినియోగం వంటి కీలక అంశాలను సృజిస్తూ, 'సైబర్ హైజీన్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్'ను నిర్వహించారు. స్పార్క్ క్లబ్ ద్వారా తమ సమాజాలలో సైబర్ అవగాహనను వ్యాప్తిచేయడంలో చురుకుగా పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునే ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గీతం



కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజోపయోగం కోసం ఉమ్మడి కార్యక్రమాలకు గల మార్గాలను అన్వేషించడానికి గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ లను సందర్శించాలని నిపుణులను సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఆహ్వానించారు. ఈ కార్యశాలను కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐ,డీఎస్) విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.

# అందుకే.. దేశ వ్యాప్తంగా పార్టీ కనుమరుగైంది!




ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణతో పాటు స్పెషల్ జోనల్ కమిటీ, డివిజినల్, ఏరియా కమిటీలకు చెందిన మరో 8 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధ డంప్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు.

'1990లో ఉద్దానంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు అనుకూలంగా పనిచేశాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో పనిచేశాను. నేను మావోయిస్టు ఉద్యమాల్లో చేరినపుడు పరిస్థితులు, ఇప్పుడు చాలా మారాయి. మేం పనిచేసిన ఆదివాసీ అటవీ ప్రాంతంలో అనేక మార్పులు వచ్చాయి. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా పార్టీ అప్డేట్ అవకపోవటమే ఈ వైఫల్యానికి కారణం. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా పార్టీ నిర్ణయాలు తీసుకోవటంతో ఈ పరిస్థితి వచ్చింది. మావోయిస్టు పార్టీ పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ అవలేదు, అందుకే ఏవోబీ సహా దేశ వ్యాప్తంగా పార్టీ కనుమరుగు అయింది' అని నారాయణ వివరించారు.

'సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలు మారలేదు. అందువల్లే పార్టీ ఇలా అయింది. పార్టీ హత్య చేసిన ఘటనల్లో నేను కూడా భాగస్వామి అయ్యాను. అయితే పార్టీ నిర్ణయాల్లో భాగంగా మాత్రమే అవి జరిగాయి. నాకు ఎవరితో వ్యక్తిగత విభేదాలు, శత్రుపుత్వం లేదు. జరిగిన ఘటనకు నేను పశ్చాత్తాపపడుతున్నా' అని మావోయిస్టు నారాయణ చెప్పారు. నారాయణరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం. ఆయన దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1990లో పీపుల్స్ వార్‌లో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో దిట్ట అనే పేరు నారాయణకు ఉంది. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ.. పార్టీ ఎదుగుదలకు కృషి చేశారు. ఏపీ, ఒడిశాల్లో అనేక కేసులు ఆయనపై ఉన్నాయి.

# గుంటూరు జిల్లాలో దారుణం.. వ్యక్తిపై యాసిడ్ దాడి



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): గుంటూరు జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తుల వివాదం నేపథ్యంలో చింతలపూడిలో శ్రీనివాసరావు అనే వ్యక్తిపై యాసిడ్ దాడి జరిగింది. ఈ దాడిలో శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి సైతం గాయాలు అయ్యాయి. దీంతో వాళ్లను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చింతలపూడిలో శ్రీనివాసరావు, సుబ్బయ్య బంధువులు. ఇద్దరి మధ్య భూ వివాదం కొనసాగుతోంది. అయితే షాపులో ఉన్న శ్రీనివాసరావుపై సుబ్బయ్య యాసిడ్ దాడి చేసి అక్కడి నుంచి పారిపోయారు. సడెన్ గా వచ్చి దాడి చేసిన దృశ్యాలు స్థానిక సీసీ టీటీ పుటేజీలో రికార్డు అయ్యారు. ఈ మేరకు పోలీసులు కేసు

## రాజధానిపై మాజీ మంత్రి ధర్మాన కీలక వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): అమరావతి రాజధాని చట్టబద్ధత కల్పిస్తూ ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం రాజధాని అమరావతిపై ఇంకా అస్పష్టమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. రాజధాని ఒకే చోట ఉండటం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి ధర్మాస ప్రసాదరావు శ్రీకాకుళం జిల్లాలో మాట్లాడుతూ ప్రజా నిర్ణయంతో రాజధాని మార్చే హక్కు ఉండాలన్నారు. మద్రాస్ నుంచి అమరావతి వరకు రాజధాని మారలేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగం పేరుతో ఒకే చోట బంధించడం సరికాదని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు

# రామాలయం కడతా.. దమ్ముంటే హర్షకుమార్ రావాలి: డిప్యూటీ స్పీకర్ రాఘురామ సవాల్



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయాన్ని కట్టి తీరుతామని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగిన ఘటన నేపథ్యంలో ఆకివీడు పెదపేట దళితులను రఘురామ రెచ్చగొట్టారని మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. తన నియోజకవర్గంలోని రామాలయానికి వెళ్లాలంటే కాలనీ వాసుల అనుమతి తీసుకోవాలా అని ప్రశ్నించారు. ఆకివీడు మండలంలో అనుమతిలేని 113 చర్చిలున్నాయని చెప్పారు. హర్ష కుమార్ వస్తే వార్ వన్ సైడ్ అంటున్నారని, దమ్ముంటే రావాలని రఘురామకృష్ణంరాజు సవాల్ విసిరారు.

మరోవైపు రామాలయం వద్ద చోటు ఘటనలో మొత్తం 57 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. 21 మంది అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గ్రామంలో 144 సెక్షన్ అమలు చేశారు.

# రహస్య పూజలు, అర్ధరాత్రి తవ్వకాలు.. రైతు పొలంలో కలకలం



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): పోలవరం జిల్లా గంగవరం మండలం ఎండపల్లి పంచాయతీ రామవరంలో గుప్తనిధుల వేట కలకలం రేపింది. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి గ్రామానికి చెందిన కొందరు గుప్త నిధుల కోసం గ్రామంలోని పలుచోట్ల రహస్యంగా పూజలు, బలులు నిర్వహిస్తూ తవ్వకాలు చేపట్టినట్టు తెలిసింది. ఈ క్రమంలో చింతలయ్య అనే రైతు పొలం గట్టు సమీపంలో అనుమానాస్పదంగా తవ్వకాలు జరుగుతుండగా గమనించి అడ్డుకోవడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే అనంతరం అర్ధరాత్రి సమయంలో రైతు లేని వేళ చూసుకుని మళ్లీ అక్కడికి చేరుకుని రహస్యంగా తవ్వకాలు పూర్తి చేసినట్టు సమాచారం.

మరుసటి రోజు ఉదయం పొలంలో తవ్వకాలు జరిగిన విషయం గమనించిన చింతలయ్య బెంబేలెత్తి గ్రామస్తులకు, సర్పంచ్ రామలక్ష్మికి సమాచారం అందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన సర్పంచ్ వెంటనే గ్రామంలో దండోరా వేయించి అత్యవసర గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అనుమానితుడైన గ్రామానికి చెందిన కోటం పోతురాజును గ్రామస్తులు నిలదీయగా, తవ్వకాలు జరిపిన విషయాన్ని అంగీకరించాడు. తనతో కలిసి పని చేసిన మిగిలిన వ్యక్తులు ప్రస్తుతం అందుబాటులో లేరని చెప్పడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ సమాచారం మేరకు గంగవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తులు నిందితుడు పోతురాజును పోలీసులకు అప్పగించగా, కేసు నమోదు చేసి పరారీలో ఉన్న మిగిలిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నంద్యాల ఫ్యాక్షన్ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు12 మందికి యావజ్జీవ శిక్ష



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్ దశాబ్ద కాలం క్రితం ఉమ్మడి కర్నూలు జిల్లాను వణికించిన ఇంజేడు కృష్ణారెడ్డి హత్య కేసులో న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘోరంలో పాలుపంచుకున్న 12 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నంద్యాల జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. ఫ్యాక్షన్ రాజకీయాల నేపథ్యంలో జరిగిన ఈ నలుగురి హత్య కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం బాధితులకు న్యాయం చేకూరింది. వివరాల్లోకి వెళితే.. 2012వ సంవత్సరంలో రాజకీయ కక్షలు, పాత పగలతో నంద్యాల సమీపంలోని ఇంజేడు గ్రామానికి చెందిన కీలక నేత ఇంజేడు కృష్ణారెడ్డిని ప్రత్యర్థులు లక్ష్యంగా చేసుకున్నారు. ఒక ప్రణాళిక ప్రకారం కృష్ణారెడ్డితో పాటు ఆయన అనుచరులు, బంధువులైన మరో ముగ్గురిని అత్యంత కిరాతకంగా వేటకొడవళ్లతో నరికి చంపారు. ఈ దారుణ ఘటనలో మొత్తం నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాక్షన్ సెగలు రేగాయి.

అయితే.. ఈ కేసులో పోలీసులు మొత్తం 18 మందిని నిందితులుగా చేర్చారు. 2012 నుండి సుమారు 14 ఏళ్ల పాటు ఈ కేసు విచారణ సాగింది. ఈ గ్యాప్‌లో నిందితుల్లో నలుగురు వివిధ కారణాలతో మరణించారు. మిగిలిన వారిలో 12 మందిపై మోపిన నేరాలు రుజువు కావడంతో, న్యాయమూర్తి వారికి జీవితఖైదు (యావజ్జీవ శిక్ష) విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో ఇద్దరికి సంబంధించి సరైన ఆధారాలు లేకపోవడంతో కోర్టు వారిని విడుదల చేసినట్లు సమాచారం. తీర్పు వెలువడే సమయానికి కోర్టు ప్రాంగణం వద్ద మరియు ఇంజేడు గ్రామ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతం కావడంతో పాత కక్షలు మళ్లీ రాజుకోకుండా డ్రోన్లతో నిఘా ఉంచారు.

# 50 ఏళ్ల కల సహకారం చేసిన జగన్..!



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వైసీపీ హయాంలో 50 ఏళ్ల కలను సహకారం చేశారని అల్లూరు సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పోర్టును ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూటపేట పోర్టు పనులు ఆపేశారంటూ వైసీపీ నేతలు 'మన మూలపేట పోర్టుకు పోదాం పదండి' కార్యక్రమాన్ని నిర్వహించారు.

4 పోర్టులు నిర్మాణం చేపట్టాం..

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బొత్స మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 4 పోర్టులు నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. అందులో ఒకటి ప్రైవేటు పోర్టు అని, మిగిలినవి ప్రభుత్వానివని తెలిపారు. వలసలను నివారణించాలనే ఉద్దేశంతో మూలపేట పోర్టుకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వం మారినంతమాత్రానా అభివృద్ధిని ఆపేస్తారా అని ప్రశ్నించారు. మూలపేట పోర్టు పూర్తి అయితే జగన్‌ను మంచి పేరు వస్తుందని పనులు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం కళ్లు తెలిపించేందుకే 'మూలపేటకు పోదాం రండి' కార్యక్రమం నిర్వహించామని బొత్స పేర్కొన్నారు. కూటమి నాయకులు వారి స్వార్థం కోసమే పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ఏం చేస్తోందని బొత్స ప్రశ్నించారు.

# మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్




ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో మావోయిస్టు పార్టీకి గట్టి దెబ్బతగిలేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 36 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్)లో పనిచేసిన సీనియర్ నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడు, ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రత్యేక జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్ సహా మొత్తం 9 మంది మావోయిస్ట్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. లొంగిపోయిన వారిలో కర్తం లచ్చు, పోడియం రాజే, కర్తం అడమే, ముచ్చిక మాస, మడవి జోగి, ముచ్చిక లక్ష్మణ్, మడవి ఆడమ, కడితి హుర్రే వంటి కీలక కేడర్లు ఉన్నారు. ప్రభుత్వ సరెండర్ అండ్ పునరావాస విధానం ప్రకారం, చెల్లూరి నారాయణరావుకు రూ.25 లక్షలు, కర్తం లచ్చుకు రూ.5 లక్షలు, ఇతర ముఖ్య కేడర్లకు రూ.4 లక్షలు చొప్పున, అలాగే మిగిలిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహక నగదు ప్రకటించారు. అదనంగా తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున డీజీపీ అందజేశారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్న ఆయుధాలను ప్రదర్శించారు. వీటిలో ఇన్సాస్ రైఫిల్, బీజీఎల్‌లు, 303 రైఫిళ్లు, ఎస్‌బిబిఎల్‌లు తదితరంగా మొత్తం 19 ఆయుధాలు ఉన్నాయి.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ గత సంవత్సరం కాలంలో రాష్ట్ర పోలీసులు మావోయిస్టు పార్టీపై విశేష విజయాలు సాధించారని తెలిపారు. పలువురు కేంద్ర కమిటీ సభ్యులు, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు సహా కీలక మావోయిస్ట్ నాయకులు ఎదురుకాల్పుల్లో హతమయ్యారని వెల్లడించారు. అలాగే, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్ర పోలీసులతో సమన్వయం ద్వారా అనేక ఆపరేషన్లలో సహకరించామని చెప్పారు. కృష్ణా, ఏలూరు, ఎన్‌టీఆర్, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో మావోయిస్టుల కుట్రలను భగ్నం చేసి, 50 మంది సభ్యులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అదనంగా, మొత్తం 31 మంది ఇతర మావోయిస్ట్ సభ్యులు అరెస్టు కాగా, 106 మంది లొంగిపోయినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీగా ఆయుధాల డంప్‌లను వెలికితీసినట్లు పోలీసులు పేర్కొన్నారు. వీటిలో ఏకే-47, ఎస్‌ఎల్‌ఆర్‌లు, ఇన్సాస్ రైఫిళ్లు, పేలుడు పదార్థాలు సహా 120కు పైగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టడంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్, గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల కృషిని డీజీపీ అభినందించారు. దీర్ఘకాలిక వ్యూహాత్మక చర్యల ఫలితంగా రాష్ట్రంలో ఎల్‌డబ్ల్యూఈ అండర్‌గ్రౌండ్ కేడర్ సంఖ్యను సున్నాకి తగ్గించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీలు, ఐజీలు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో జంటహత్యల కలకలం.. పక్కా ప్లాన్‌తో అటాక్ ?



ఏపీ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఇద్దరు యువకుల హత్యలు కలకలం రేపాయి. కొడవలూరు మండలం గండవరం వద్ద ఈ దారుణ ఘటన జరిగింది. వడ్డిపాలెం మెయిన్ రోడ్డులో ఇద్దరు యువకులను గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత దారుణంగా హతమార్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతిచెందిన యువకులను పెద్దపుత్తెడు గ్రామానికి చెందిన కుందుర్తి వెంకటేష్ (29), వెంగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బాలవెంకయ్య (27)గా గుర్తించారు. గత రాత్రి వరికోత మిషన్ లో డీజిల్ పోసేందుకు వెళ్తుండగా.. దుండగులు దారికాచి చంపినట్లుగా భావిస్తున్నారు. పాతకక్షల నేపథ్యంలోనే తమ కుమారులను చంపేశారంటూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు కొడవలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పక్కా ప్లాన్ తోనే వెంకటేష్, వెంకయ్యలపై అటాక్ చేసి చంపినట్లుగా అనుమానిస్తున్నారు. గ్రామంలో గతంలో వివాహేతర సంబంధాల గొడవలు జరగ్గా.. ఆ గొడవల కారణంగానే వీరిని చంపినట్లుగా కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...
మంగళవారం 31 మార్చి 2026

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ఇనుగుర్తి, 30 మార్చి (క్రాంతి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై ఇనుగుర్తి మండల కేంద్రం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరిప్రసాద్ అధ్యక్షతన సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, గ్రామల సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు హాజరు కాగా 10 అంశాల (1,పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ సమస్యల పరిష్కారం, 2, సంక్షేమం,3 విద్య,4 ఆరోగ్యం, 5 రైతులు, 6 పిల్లల రక్షణ, భద్రత యువతకు డ్రగ్స్ పై అవగాహన, 7 సురక్షితంగా ఇంటికి చేరుకోవడం (అరైవ్ అలైవ్), 8 యువత మరియు క్రీడలు, 9 మహిళలు వారి రక్షణ, 10 పర్యావరణం ) పై చర్చించి, అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారులు రౌడీలు కాదు తెలంగాణ స్వాప్నికులు

### ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు గుర్రం రఘు



గీసుకొండ, 30 మార్చి (క్రాంతి న్యూస్): అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ కారులపై ఆదివారం రాత్రి జరిగిన అరెస్టులను వరంగల్ జిల్లా ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు గుర్రం రఘు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కారులు తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేపట్టారని తెలిపారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం, 25,000 గౌరవ వేతనం, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఉచిత బస్-రైలు ప్రయాణం, గుర్తింపు కార్డులు, ఉచిత విద్య--వైద్యం వంటి హామీలు రెండున్నర సంవత్సరాలైనా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కారులను రౌడీలు, గూండాలుగా ముద్ర వేయడం తగదని, వారు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలని స్పష్టం చేశారు. సబ్ కమిటీ ఏర్పాటు చేసి కోదండరామ్‌ను చైర్మన్‌గా, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సభ్యుడిగా చేర్చి ఉద్యమ కారులకు తక్షణ న్యాయం చేయాలని కోరారు. గీసుగొండ మండల అధ్యక్షుడు ఆడేపు రమేష్ సహా పలువురిపై నమోదు చేసిన బైండోవర్ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు.

## నిరాహార దీక్షకు ఆర్థిక సహాయం చేసిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి





గీసుకొండ, 30 మార్చి (క్రాంతి న్యూస్): హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మేడి పాపన్న ఆధ్వర్యంలో జరిగిన నిరాహార దీక్షకు మద్దతుగా వరంగల్ జిల్లా గీసుకొండ మండలానికి చెందిన నాయకులు సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాహిత నాయకుడు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి 10,000 ఆర్థిక సహాయాన్ని గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్రైమేట్ కి, మండల అధ్యక్షుడు యాకూబ్ కి అందజేశారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమాలకు ఎప్పటికప్పుడు అండగా నిలుస్తున్న ఆయన సేవలను ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన సర్పంచ్ రాజా మహేందర్ రెడ్డి



వనపర్తి, 30 మార్చి (క్రాంతి న్యూస్): పెద్ద మందడి మండలం అల్వాల గ్రామంలో దేవాలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్ ను సర్పంచ్ రాజా మహేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ టిఫిన్ సెంటర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్న అశన్న యాదవ్ ను సర్పంచ్ అభినందించారు. దినదినాభివృద్ధి చెందుతున్న గ్రామంలో ఇలాంటి వ్యాపార సముదాయాల ఏర్పాటు లాభదాయకంగా ఉంటుందని యువకులు ఉద్యోగ కల్పనతో పాటు ఇలాంటి ఉపాధి,వ్యాపార అవకాశాలపై కూడా దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. యువకులు చెడు మార్గాలలో కాకుండా భవిష్యత్తు బాగుండే మార్గాలను ఎంచుకొని ముందుకు నడవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి,మోహన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,సాయిలుయాదవ్,రాజా వర్ధన్ రెడ్డి,కృష్ణయ్య యాదవ్,రాములు యాదవ్,బాల స్వామి యాదవ్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు మధుసూదన్ రెడ్డి వందల కోట్ల అవినీతి ఆరోపణలు

### కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు, 30 మార్చి (క్రాంతి న్యూస్): రామచంద్రాపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించి పలు ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో మైనింగ్‌పై చర్చ జరిగిన సందర్భంగా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు మధుసూదన్ రెడ్డి వందల కోట్ల రూపాయల అవినీతిని "చిన్న తప్పు"గా పేర్కొనడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. హరీశ్ రావు నిజాయితీ పరుడైతే మధుసూదన్ రెడ్డి మైనింగ్ వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రజా సమస్యలు, అభివృద్ధిపై చర్చించాల్సిందిపోయి అవినీతి పరులకు వత్తాసు పలకడం దురదృష్టకరమని విమర్శించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలోనే లక్డారం ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరిగిందని, అప్పటి మైనింగ్ అధికారుల క్లోజర్ లెటర్ అంశంపై వివరణ ఇవ్వాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని క్రషర్లకు సరైన అనుమతులు లేవని, 2023లో 38 క్రషర్ల ద్వారా ఎన్‌క్రోచ్‌మెంట్ చేస్తూ మైనింగ్ జరుగుతుంటే అప్పటి ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. రూ.380 కోట్ల అక్రమ మైనింగ్ చిన్న విషయం కాదని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ మాఫియాపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని, దీనిలో వారి పాత్ర ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. 62 సర్వే నంబరులో ప్రభుత్వ భూములపై వందల కోట్ల రూపాయల స్కాం జరిగిందని ఆరోపించారు. ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ పేరుతో రూ.90 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇంద్రేశం, పోచారం ప్రాంతాల్లో భూ కబ్జాలు జరిగాయని తెలిపారు. ఆనంద్ నగర్‌లో ఎమ్మెల్యే అనుచరులు ప్లాట్ల యజమానులను వేధించిన ఘటనలపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై సిట్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అక్రమాలపై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాసుపుస్తకాల పేరుతో 117 మంది రైతుల వద్ద డబ్బులు వసూలు చేసిన ఘటనపై విచారణ జరపాలని, అభివృద్ధి నిధులను కాంట్రాక్టర్లతో కుమ్మక్కై దుర్వినియోగం చేశారని ఆరోపించారు. 2014లో ఎమ్మెల్యే ఆస్తులు ఎంత, 2026లో ఎంత అయ్యాయో వెల్లడించాలని, ఆస్తులపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట ఆర్టిజన్ కార్మికుల ధర్నా

### ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

### ఈనెల ఏప్రిల్ 8వ తేదీన విద్యుత్ కార్మికుల సమ్మె సురువు



పటాన్ చెరు, 30 మార్చి (క్రాంతి న్యూస్): విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సోమవారం రెండవ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించలని కోర్టు తీర్పు ఇచ్చింది. అయినా విద్యుత్ యాజమాన్యం ప్రభుత్వం గత సంవత్సరం నుండి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్.టు.పోల్ వర్కర్లను ఎఫ్. ఓ.సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్మికుల జేఏసీ అధ్యక్షులు పర్వయ్య కార్యదర్శి రఘు డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్మిక సంఘాలు ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపారు అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ వర్తింప జేయాలను డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2వ తేదీ గురువారం రోజు సంగారెడ్డి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు వంటావార్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే , ఏప్రిల్ 8వ తేదీ వరకు యాజమాన్యం ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసిని పిలిచి చర్చలు జరపకపోతే 8వ తేదీ బుధవారం రోజు కార్మికులమంతా సమ్మెకు వెళ్లడం జరుగుతుంది కాబట్టి పూర్తిస్థాయిలో రైతులకు, ప్రజలకు, వాణిజ్య వ్యాపార వేతలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన యాజమాన్యం ప్రభుత్వం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి ఆలోచన చేసి న్యాయపరమైన హక్కులనే కార్మికులు అడగడం జరుగుతుంది కాబట్టి ఎట్టి పరిస్థితిలో యాజమాన్యం ప్రభుత్వం ఆలోచన చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానికి ప్రభుత్వం యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు రమేష్, మురళి, అక్షయ్,శివ, సుధాకర్, నర్సింలు, సత్యనారాయణ గౌడ్, సుబ్బారెడ్డి,అనిల్, ఉమాకాంత్,సురేష్, రవీందర్,శివలిల, కవిత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నుంచి నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ నాయకులు



గీసుకొండ, 30 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల సంక్షేమ పథకాల అమలు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా వరంగల్ జిల్లా నుంచి వందలాదిమంది ఎమ్మార్పీఎస్ నాయకులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వం వహించగా, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్రైమేట్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దళిత కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించడం, ప్రతి అర్హత కుటుంబానికి మూడు ఎకరాల భూమి పంపిణీ చేయడం, కార్పొరేషన్లలో 25% రిజర్వేషన్ కల్పించడం, దళిత పిల్లలకు ఉచిత విద్య అందించడం వంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. దళితుల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలు కేవలం హామీలుగానే మిగిలిపోవడం బాధాకరమని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## స్థలాలు కబ్జాకు గురి కాకుండా చూడాలని ప్రజావాణి లో కలసి వినతిపత్రం ప్రెసిడెంట్ అఫ్జల్ షేక్





కుత్బుల్లాపూర్, 30 మార్చి (క్రాంతి న్యూస్): మండల పరిధిలోని గాజులరామారం నందుగలరనందు స్మృతి వనం కొరకు ఐదు ఎకరాలు స్థలము కేటాయించడం జరిగినది దానికోరాకు ప్రజావాణి కలసి మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, గాజులరామారం కమిషనర్ ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అట్టి దానిని కొంతమంది కబ్జాచేయుచున్నారు- అట్టి కబ్జాలను తొలగించి -పార్కును డవలప్ చేయుట కొరకు మనవి కుత్బుల్లాపూర్ మండల,గాజుల రామారం దేవేందర్ నగర్,బస్తీనందు గల స్మృతి వనం అనగా పార్కు కొరకు ప్రభుత్వం ఐదు ఎకరాలు ప్రస్తుతము అట్టి పార్కు స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారన్నారు 1) బుర్గరాజు, 2), ఇబ్రహీం, 3) అబేద్ 4) షామ్) వీరు కబ్జా చేస్తున్నారు కావున తమరు సంబంధిత అధికారులకు విన్నవించుకోవడం జరిగింది ఇలాంటి స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుకుంటున్నామని అన్నారు కాపాడి పార్కును చేయవలసిందిగా కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

### డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళికేరి



మహబూబాబాద్, 30 మార్చి (క్రాంతి న్యూస్): అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇళ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది శిక్షణ, డేటా సేకరణ విధానాలు వంటి అంశాలపై కలెక్టర్లకు సూచనలు అందించారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇళ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, గణన చేయాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిధిలో సెన్సస్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సి.పిఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో అమాంతంగా పెరుగుతున్న 'మైగ్రేన్' సమస్య.. కారణాలు ఇవే.. జాగ్రత్త సుమీ.!

స్పోర్ట్స్ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): గత కొంతకాలంగా చాలామంది మహిళలు మైగ్రేన్ సమస్యతో తెగ ఇబ్బందులు పడుతున్నారు. నిజానికి మైగ్రేన్ అనేది సాధారణ తలనొప్పి కాదు. ఇది తరచుగా వస్తూ.. తల నొప్పి ఎక్కువగా తీవ్రంగా ఉంటుంది. ఇది సాధారణ తలనొప్పికి భిన్నంగా, తరచుగా తలలోని ఒక భాగంలో కొట్టుకుంటున్నట్లుగా నొప్పిని కలిగిస్తుంది. మైగ్రేన్ సమయంలో వాంతులు, మలబద్ధకం, వెలుతురు, శబ్దానికి అసహనం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరికి తల తిరగడం, బలహీనత కూడా ఉండడం చూడవచ్చు.



అనారోగ్యకరమైన జీవనశైలి, అధిక ఒత్తిడి, సరైన నిద్రలేమి ఉన్న మహిళల్లో మైగ్రేన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా హార్మోన్ల మార్పులు కూడా దీనికి ప్రధాన కారణం. పీరియడ్స్, గర్భధారణ లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల మైగ్రేన్ తీవ్రత పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే క్రమంగా తీవ్రమవుతుంది. ఇవే కాదు మైగ్రేన్ కు మరిన్ని కారణాలు కూడా ఉన్నాయి. ఎక్కువగా ఆందోళన చెందడం, మానసిక ఒత్తిడి ఈ సమస్యను పెంచుతాయి. అలాగే రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోవడం, సరైన విశ్రాంతి లేకపోవడం కూడా మైగ్రేన్‌కు దారి తీస్తాయి. కొంతమందిలో ఎక్కువసేపు మొబైల్ లేదా కంప్యూటర్ స్క్రీన్ చూడటం, గట్టిగా శబ్దం వినడం కూడా మైగ్రేన్ ను ట్రిగర్ చేస్తాయి.

అలాగే ఆహారపు అలవాట్లు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువసేపు ఆకలిగా ఉండటం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వలన మైగ్రేన్ సమస్య పెరిగే అవకాశం ఉంది. ఈ అన్ని కారణాలు కలిపి సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. మైగ్రేన్‌ను నియంత్రించడానికి కొన్ని సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ప్రతిరోజూ ఒక మంచి జీవనశైలిని పాటించడం, సమయానికి నిద్రపోతూ.. తగినంత నిద్ర తీసుకోవడం ముఖ్యము. ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం చేయడం మంచిది. ఎక్కువసేపు స్క్రీన్ ముందు ఉండకుండా మధ్య మధ్యలో కళ్లకు విశ్రాంతి ఇవ్వాలి.

ఇంకా ఆహారంపై కూడా శ్రద్ధ పెట్టాలి. ఎక్కువసేపు ఖాళీ కడుపుతో ఉండకూడదు. రోజుకు తగినంత నీరు తాగడం కూడా అవసరం. ఈ చిన్న చిన్న అలవాట్లు మైగ్రేన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే మైగ్రేన్ తరచుగా వస్తుంటే దాన్ని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మైగ్రేన్‌ను ప్రేరేపించే కారణాలను గుర్తించి వాటికి దూరంగా ఉండాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, శరీరాన్ని చురుకుగా ఉంచడం అవసరం.

# వృద్ధాప్యం కారణంగా వచ్చే జ్ఞాపకశక్తి తగ్గుదల సమస్యను అధిగమించవచ్చట.. వెల్లడించిన సైంటిస్టులు

స్పోర్ట్స్ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): వయస్సు పెరుగుతున్న కొద్దీ జ్ఞాపకశక్తి తగ్గుదల సాధారణంగా కనిపించే సమస్య. అయితే వృద్ధాప్యంతో వచ్చే జ్ఞాపకశక్తి తగ్గుదలను తిరిగి మెరుగుపరచడంలో గట్ మైక్రోబియోమ్ (మంచి బ్యాక్టీరియా) కీలక పాత్ర పోషించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా గట్ (జీర్ణ వ్యవస్థ) నుంచి మెదడుకు సంకేతాలు పంపే వెగస్ నర్వ్‌ను ఉత్తేజితం చేయడం ద్వారా ఈ ప్రభావం సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. వయస్సు పెరిగేకొద్దీ ఆరోగ్య సమస్యలకు గట్‌లో పరిష్కారాలను కనుగొనే దిశగా పరిశోధనలు సాగుతున్నాయి. కొంతమంది వృద్ధులు ఎందుకు మానసికంగా చురుకుగా ఉంటారో, మరికొందరిలో **50-60** ఏళ్ల వయస్సు నుంచే జ్ఞాపకశక్తి తగ్గుదల ఎందుకు మొదలవుతుందో తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ పరిశోధనలు జరిగాయి. జ్ఞాపకశక్తి తగ్గుదల అనేది ముందే నిర్ణయించబడిన ప్రక్రియ కాదని, శరీరంలోని పలు వ్యవస్థలు దీనిని ప్రభావితం చేస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ ఈ ప్రక్రియలో కీలక నియంత్రకంగా పనిచేస్తుందని నిపుణులు వెల్లడించారు.




పరిశోధనలో ఆశ్చర్యకర ఫలితాలు..

నేచర్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ఎలుకలపై నిర్వహించారు. గట్‌లో సహజంగా నివసించే సూక్ష్మజీవుల సమూహమైన గట్ మైక్రోబియోమ్ వయస్సుతో మార్పులకు లోనవుతుందని పరిశోధకులు గుర్తించారు. కొన్ని బ్యాక్టీరియా జాతులు పెరగడం, మరికొన్ని తగ్గడం వల్ల ఈ మార్పులు జరుగుతాయి. ఈ మార్పులను గమనించే గట్‌లోని ఇమ్యూన్ కణాలు ఇన్‌ఫ్లమేటరీ ప్రతిస్పందనను ప్రారంభిస్తాయి. ఈ ఇన్‌ఫ్లమేషన్ వల్ల వెగస్ నర్వ్ పనితీరు దెబ్బతిని, మెదడులో జ్ఞాపకశక్తి, మార్గదర్శకతకు బాధ్యత వహించే హిప్పోకాంపస్‌కు సంకేతాలు సరిగా చేరవు. దీంతో జ్ఞాపకశక్తి తగ్గుదల కనిపిస్తుంది. పరిశోధనలో భాగంగా వృద్ధ ఎలుకలలో వెగస్ నర్వ్‌ను ఉత్తేజితం చేయగా ఆశ్చర్యకర ఫలితాలు వచ్చాయి. ముందుగా మరిచిపోయే లక్షణాలు ఉన్న ఎలుకలు, ఉత్తేజితం అయిన తర్వాత యువ ఎలుకల మాదిరిగా కొత్త వస్తువులను గుర్తించడం, మార్గాలను గుర్తించడం వంటి పనులను సులభంగా చేయగలిగాయి.

ఈ బ్యాక్టీరియాతోనే జ్ఞాపకశక్తి తగ్గుదల..

ఇంకా పరిశోధనలో, వృద్ధ ఎలుకల గట్‌లో పారాబాక్టీరోయిడ్స్ గోల్డ్‌స్టీనీ అనే బ్యాక్టీరియా పెరుగుదల కనిపించింది. ఈ బ్యాక్టీరియా జ్ఞాపకశక్తి తగ్గుదలతో నేరుగా సంబంధం ఉందని గుర్తించారు. ఈ బ్యాక్టీరియాను యువ ఎలుకల గట్‌లో ప్రవేశపెట్టగా, వాటి గుర్తింపు సామర్థ్యం తగ్గడం, మెజ్ పరీక్షల్లో పనితీరు దెబ్బతినడం గమనించారు. ఇది హిప్పోకాంపస్ కార్యకలాపం తగ్గడంతో అనుసంధానమై ఉంది. ఇక ఈ బ్యాక్టీరియా పెరుగుదలతో మీడియం-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ అనే మెటాబోలైట్లు కూడా పెరుగుతున్నాయి. ఇవి గట్‌లోని మైలోయిడ్ కణాలను ఉత్తేజితం చేసి ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతాయి. ఈ ఇన్‌ఫ్లమేషన్ వెగస్ నర్వ్ పనితీరును అడ్డుకుని, హిప్పోకాంపస్ కార్యకలాపాన్ని తగ్గించి, జ్ఞాపకశక్తి ఏర్పడే ప్రక్రియను దెబ్బతీస్తుందని పరిశోధకులు వివరించారు.

మరోవైపు, వెగస్ నర్వ్‌ను ఉత్తేజితం చేసే ప్రత్యేక మాలిక్యూల్‌ను వృద్ధ ఎలుకలకు ఇచ్చినప్పుడు, వాటి మానసిక పనితీరు యువ ఎలుకలతో సమానంగా మారిందని అధ్యయనం వెల్లడించింది. ఈ పరిశోధన ద్వారా గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా మెదడు పనితీరును ప్రభావితం చేయవచ్చని స్పష్టమైంది. గట్ మైక్రోబియోమ్‌ను నియంత్రించడం, ముఖ్యంగా దాని మెటాబోలైట్లను సరిచేయడం ద్వారా జ్ఞాపకశక్తి తగ్గుదలను నియంత్రించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.



KR TV క్రాంతి
మంగళవారం 31 మార్చి 2026

# క్రీడలు

epaper.krtvnews.com



## గర్ల్ ఫ్రెండ్ కు రూ. 1.7 కోట్ల విలువైన కారును బహుమతిగా ఇచ్చిన హార్దిక్ పాండ్యా..!



స్పోర్ట్స్ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ 'హార్దిక్ పాండ్యా' మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ అనేకసార్లు వార్తల్లో నిలుస్తున్నారు. గత కొద్దిరోజులుగా తన గర్ల్ ఫ్రెండ్ మాహికా శర్మపై ఉన్న ప్రేమను చూపిస్తున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు హార్దిక్ ఓ ఖరీదైన కానుకను తన గర్ల్ ఫ్రెండ్ కు అందించారు. దాదాపు రూ. 1.7 కోట్ల విలువైన సరికొత్త మెర్సిడెస్ బెంజ్ ఎ-క్లాస్ లగ్జరీ కారును ఆమెకు బహుమతిగా ఇచ్చి ఆశ్చర్యపరిచారు. భారతదేశంలోనే అత్యంత విలాసవంతమైన వాహనాల్లో ఒకటిగా పేరుగాంచిన ఈ మోడల్ కారును హార్దిక్ తన ప్రియురాలికి గిఫ్ట్ గా ఇచ్చాడు.

కొద్దిరోజుల క్రితమే హార్దిక్ తన కోసం రూ. 12 కోట్ల విలువైన ఫెరారీ కారును కొనుగోలు చేశారు. ఇప్పుడు మాహికాకు ఈ ప్రీమియం కారును గిఫ్ట్‌గా ఇవ్వడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ జంట కారుతో దిగిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మధ్యనే పాండ్య నా విజయాల్లో మాహికా పాత్ర ఎంతో ఉందని హార్దిక్ పలు సందర్భాల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. కేవలం వ్యక్తిగత జీవితంలోనే కాకుండా, క్రికెట్ మైదానంలోనూ హార్దిక్ పాండ్యా సత్తా చాటుతున్నారు.

ఇక ఆదివారం వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 2012 తర్వాత ముంబై ఇండియన్స్ ఓ ఐపీఎల్ సీజన్ లో తమ తొలి మ్యాచ్ ను గెలవడం ఇదే మొదటిసారి. ఈ గెలుపుతో ముంబై తమ చెత్త రికార్డును చెరిపివేసింది. ఈ మ్యాచ్‌లో కేకేఆర్ నిర్దేశించిన 221 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ 19.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (78), ర్యాన్ రికెల్టన్ (81) మెరుపు హాఫ్ సెంచరీలతో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించారు.

## పాకిస్థాన్ లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్ బజారున పీఎస్‌ఎల్ పరువు!



స్పోర్ట్స్ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): పులిని చూసి నక్క వాత పెట్టుకున్న చందంగా ఐపీఎల్‌ను చూసి పీఎస్ఎల్ నిర్వహిస్తోంది పాకిస్థాన్. పీఎస్ఎల్ 2026 సీజన్‌లో ఒక్కొక్కటిగా వివాదాలు బయటపడుతున్నాయి. ప్రారంభం మ్యాచ్‌లో వైట్ బాల్ పింక్ బాల్‌గా మారిన వివాదాన్ని చూశాం. తాజాగా లాహోర్ ఖలందర్స్, కరాచీ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ మరో వివాదం పుట్టుకొచ్చింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో లాహోర్ జట్టుకు 'బాల్ ట్యాంపరింగ్' ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా ఐదు పరుగుల పెనాల్టీ విధించడం పెను సంచలనంగా మారింది. హారిస్ రవూఫ్ చివరి ఓవర్ వేయడానికి సిద్ధమవుతున్న సమయంలో, అంపైర్ ఫైసల్ అఫ్రిది బంతిని తనిఖీ చేశారు. ఆ బాల్ ఆకారం ఉద్దేశపూర్వకంగా మార్చారని నిర్ధారించారు. ఐదు పరుగులు పెనల్టీ విధించారు. దీంతో కరాచీ కింగ్స్ లక్ష్యం 14 పరుగుల నుంచి ఒక్కసారిగా 9 పరుగులకు తగ్గిపోయింది.

ఈ నిర్ణయంపై లాహోర్ కెప్టెన్ షాహీన్ షా అఫ్రిది మైదానంలోనే తీవ్ర అసహనం వ్యక్తం చేసినప్పటికీ, మ్యాచ్ అనంతరం మాత్రం చాలా సంయమనంతో స్పందించారు. "అక్కడ అసలు ఏం జరిగిందో నాకు తెలియదు. కెమెరా ఫుటేజీని చూసిన తర్వాతే దీనిపై ఒక నిర్ణయానికి వస్తాం. ఐదు పరుగులు పెనాల్టీగా ఇచ్చేశారు. ఇప్పుడు మేము చేయగలిగింది ఏమీ లేదు" అంటూ షాహీన్ సమాధానమిచ్చాడు. అబ్బాస్ అఫ్రిది ఆఖరి ఓవర్‌లో ఫోర్, సిక్సర్‌తో చెలరేగడంతో డేవిడ్ వార్నర్ నేతృత్వంలోని కరాచీ కింగ్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఇక ఈ బాల్ ట్యాంపరింగ్‌పై సోషల్ మీడియాలో చర్చలు ఊపందుకున్నాయి. నెటిజన్లు పీఎస్ఎల్‌పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. ఒక లీగ్ మ్యాచ్‌లో గెలిచేందుకు మరీ ఇంతలా దిగజారాలా? అంటూ తిట్టిపోస్తున్నారు. పాకిస్థాన్ లీగ్ పరువు బజారున పడుతోందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

## సబలెంకా సన్‌షైన్ డబుల్.. మియామి ఓపెన్ టైటిల్ కైవసం



స్పోర్ట్స్ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): టాప్ సీడ్ అరీనా సబలెంకా ఖాతాలో మరో ఘనత. ఇటీవలే ఇండియన్ వెల్స్ గెలిచిన ఈ బెలారస్ భామ.. తాజాగా ఆదివారం ముగిసిన మియామి ఓపెన్‌లోనూ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుని 'సన్‌షైన్ డబుల్' సాధించింది. ఫైనల్‌లో సబలెంకా.. 6-2, 4-6, 6-3తో నాలుగో సీడ్ కోకో గాఫ్ (యూఎస్ఏ)ను చిత్తుచేసింది.

టెన్నిస్‌లో గ్రాండ్‌స్లామ్ ఈవెంట్స్ తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ టోర్నీల (ఇండియానా వెల్స్, మియామి ఓపెన్)ను ఒకే సీజన్‌లో గెలిచిన ప్లేయర్లకు సన్‌షైన్ డబుల్ గెలిచిన ఆటగాళ్లుగా గుర్తింపు దక్కుతుంది. 2022లో పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి ప్లేయర్ (మొత్తంగా ఐదో) క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది.

## ఐపీఎల్‌లో మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ రేర్ రికార్డు!



స్పోర్ట్స్ న్యూస్, 30 మార్చి (క్రాంతి న్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన విదేశీ ఆటగాడిగా నరైన్ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ 2026లో ఆదివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున బరిలోకి దిగడంతో ఈ రికార్డు నెలకొల్పాడు. ఇది నరైన్‌కు 190వ ఐపీఎల్ మ్యాచ్ కావడం విశేషం. అన్ని మ్యాచ్‌లను కేకేఆర్ తరపునే ఆడడం విశేషం.

సునీల్ నరైన్ తన సహచర వెస్టిండీస్ ఆటగాడు కీరన్ పొలార్డ్ రికార్డును అధిగమించాడు. పోలార్డ్ ముంబై ఇండియన్స్ తరపున 189 మ్యాచ్‌లు ఆడగా.. నరైన్ ఇప్పుడు 190 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్ (184 - ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), డేవిడ్ వార్నర్ (184 - ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్), డ్వేన్ బ్రావో (161 - చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ లయన్స్, ముంబై ఇండియన్స్) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

సునీల్ నరైన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ 2012 వేలంలో రూ. 3.4 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లోనే జట్టుకు టైటిల్ అందించిన నరైన్.. ఆ తర్వాత కూడా రెండు సార్లు ఐపీఎల్ ట్రోఫీ గెలిచాడు. ప్రారంభంలో మిస్టరీ స్పిన్నర్‌గా గుర్తింపు పొందిన నరైన్.. కాలక్రమేణా అద్భుతమైన ఆల్‌రౌండర్‌గా మారాడు. బౌలింగ్‌లో ఇప్పటివరకు 187 ఇన్నింగ్స్‌లలో 192 వికెట్లు తీశాడు. ఇందులో ఏడు సార్లు నాలుగు వికెట్లు, ఒకసారి ఐదు వికెట్లు సాధించాడు. బ్యాటింగ్‌లో 122 ఇన్నింగ్స్‌లలో 1780 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఏడు అర్ధశతకాలు ఉన్నాయి. 2024 సీజన్ నరైన్‌కు ప్రత్యేకంగా నిలిచింది. ఆ సీజన్‌లో 488 పరుగులు చేసి, 17 వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెరిశాడు. ఈ ప్రదర్శనతో అతడిని 2025 వేలానికి ముందు కేకేఆర్ రూ. 12 కోట్లకు రిటైన్ చేసింది. అయితే 2025 సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 12 వికెట్లు మాత్రమే తీసి, బ్యాటింగ్‌లో 246 పరుగులు మాత్రమే చేశాడు.


ఐపీఎల్‌లో విదేశీ ఆటగాళ్ల అత్యధిక మ్యాచ్‌లు:

190 -సునీల్ నరైన్ (కోల్‌కతా నైట్ రైడర్స్)
189 - కీరన్ పోలార్డ్ (ముంబై ఇండియన్స్)
184 - ఏబీ డివిలియర్స్ (ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)
184 - డేవిడ్ వార్నర్ (ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్)
161 -డ్వేన్ బ్రావో (చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ లయన్స్, ముంబై ఇండియన్స్)

క్రాంతి KR TV
మంగళవారం 31 మార్చి 2026
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# లీడింగ్ బ్యానర్‌లో నితిన్ కొత్త సినిమా

## ఈసారైనా హిట్టు పడేనా




చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి నితిన్‌కు ఈ సినిమానైనా కలిసొస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.

# మెగా అభిమానులకు షాక్

## మరోసారి వాయిదా పడనున్న ‘పెద్ది’!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘పెద్ది’ సినిమా విడుదల మరోసారి వాయిదా పడబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు హల్ చల్ చేస్తున్నాయి. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, ముందుగా అనుకున్న ఏప్రిల్ 30వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడం కష్టమేనని సమాచారం. వాయిదా పడుతూ వస్తున్న ఈ చిత్రం, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వాయిదా పడటం తమిళ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న ‘కర’ చిత్రానికి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఏప్రిల్ 30న విడుదల కానున్న ‘కర’ మూవీకి ఇప్పుడు తెలుగు, తమిళ మార్కెట్లలో సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసే అవకాశం దక్కింది. వాస్తవానికి ‘పెద్ది’ చిత్రాన్ని మార్చి 2026లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే.

కానీ, షూటింగ్ సమయంలో రామ్ చరణ్‌కు చిన్న గాయం కావడం వల్ల చిత్రీకరణకు కాస్త విరామం ఇవ్వాల్సి వచ్చిందట. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను మే చివరలో లేదా జూన్ 2026లో విడుదల చేసేందుకు నిర్మాతలు కసరత్తు చేస్తున్నారట. బుచ్చిబాబు సనా, ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు వంటి స్టార్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా అవుట్‌పుట్ విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే చిత్ర యూనిట్ నిదానంగా పనులు పూర్తి చేస్తోందని టాక్. అధికారిక ప్రకటన ఇంకా రానప్పటికీ, ఇతర సినిమాల నిర్మాతలు, పంపిణీదారులు ‘పెద్ది’ కొత్త రిలీజ్ డేట్‌ను బట్టి తమ సినిమాల షెడ్యూల్స్‌ను అడ్జస్ట్ చేసుకుంటున్నారని తెలుస్తోంది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కాబట్టి సరైన టైమ్ చూసి మే లేదా జూన్‌లో విడుదల చేయడమే ఉత్తమమని మేకర్స్ భావిస్తున్నారు. ఇక ఈ విషయం తెలుసుకున్న మెగా అభిమానులు షాక్ అవుతున్నారు.





# నటుడు ప్రకాశ్ రాజ్ ఇంట తీవ్ర విషాదం



విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి సువర్ణలత (86) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో సతమతమవుతున్న ఆవిడ.. సోమవారం ఉదయం ఇంటిలోనే తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. సాయంత్రం బెంగళూరులోనే ఆమె భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా.. గతంలో నైటింగేల్స్ మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ డిమెన్షియా సదస్సులో ప్రకాశ్ రాజ్ మాట్లాడుతూ.. తన తల్లికి మెదడులో చిన్న కణితికి సర్జరీ చేశారని, ఆ సమయంలో మూడురోజులపాటు ఆమె మెమొరీలాస్ కు గురయ్యారని పేర్కొన్నారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆమె కోలుకున్నారని తెలిపారు. ఇక ప్రకాశ్ రాజ్ విషయానికొస్తే.. హీరో, విలన్, తండ్రి, సోదరుడు పాత్రలతో తెలుగు ప్రేక్షకులకు ప్రకాశ్ రాజ్ దగ్గరైన విషయం తెలిసిందే. తన నటనతో ఆయన ఇండస్ట్రీలో స్టార్ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా తెరకెక్కిన స్పిరిట్ సినిమాలో ప్రకాశ్ రాజ్ కీలకపాత్రలో కనిపించనున్నారు.

# తెలుగులో కలిసిరాని అదృష్టం

## కోలీవుడ్‌లో బంపర్ ఆఫర్ అందుకున్న కేతిక శర్మ

తెలుగు తెరపై ‘రొమాంటిక్’ ఎంట్రీతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు పుట్టించిన అందాల భామ కేతిక శర్మ, ఇప్పుడు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి కోలీవుడ్ బాట పట్టింది. పూరీ జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరీ సరసన నటించిన మొదటి సినిమాతోనే గ్లామర్ పరంగా మంచి మార్కులు కొట్టేసినా, ఈ అమ్మడుకి ఆశించిన స్థాయిలో సక్సెస్ మాత్రం దక్కలేదు. ఆ తర్వాత నాగశౌర్యతో ‘లక్ష్య’, పంజా వైష్ణవ్ తేజ్‌తో ‘రంగ రంగ వైభవంగా’, ఏకంగా పవన్ కళ్యాణ్ సరసన ‘బ్రో’ వంటి భారీ చిత్రాల్లో నటించినప్పటికీ, ఒక్కటి కూడా బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ అవ్వకపోవడం కేతిక కెరీర్‌కు పెద్ద మైనస్‌గా మారింది. ఇక గత ఏడాది విడుదలైన సింగిల్, రాబిన్ హుడ్ చిత్రాలు కూడా డిజాస్టర్లుగా నిలవడంతో తెలుగులో ఈమెకు అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఈ క్రేజీ బ్యూటీ ఇప్పుడు తమిళ చిత్ర పరిశ్రమపై కన్నేసింది. అక్కడ మ్యూజిక్ డైరెక్టర్ కమ్ హీరో హిప్ హాప్ తమిళ ఆది దర్శకత్వంలో రూపొందుతున్న ‘మీసయ మురుక్కు-2’ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం దక్కించుకుంది.

ఈ సినిమాలో ‘ఆర పత్తుక్కు పత్తు’ అనే మాస్ సాంగ్‌లో కేతిక వేసిన స్టెప్పులు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేతిక గ్లామర్ చూసిన తమిళ తంబీలు ఇప్పటికే ఫిదా అయిపోతున్నారు. ఈ క్రమంలో.. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కేతిక శర్మ తన కొత్త ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. “తెలుగు సినిమాల్లో నటించడం నాకు మంచి అనుభవాన్ని ఇచ్చింది. ఇప్పుడు తమిళ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ కూడా నా నటనతో ప్రేక్షకులను మెప్పించి, ఒక టాప్ హీరోయిన్‌గా స్థిరపడాలని కోరుకుంటున్నాను. తమిళ అభిమానుల ప్రేమను పొందేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని చెప్పుకొచ్చింది. ఈ వ్యాఖ్యలు విన్న నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. “తెలుగులో ఎలాగో ఒక్క హిట్ కొట్టలేకపోయావు.. కనీసం కోలీవుడ్‌లో అయినా అగ్ర నటిగా ఎదగాలి” అంటూ కేతికకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. మరి ఈ తమిళ సినిమాతో కేతిక దశ తిరుగుతుందో లేదో చూడాలి.

Printed, Published and owned by ------------------------, Printed at ------------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com